# తెల్లవారి

## 1 వ రంగము.

[చెట్లు, చేమలు...చిన్న, పెద్ద పొదలు.. చుట్టుపట్లు, కీచురాళ్ళధ్వని. చిన్న అడవిలా వుంటుంది. చక్కని పూలచెట్లు. పిచ్చివాడులా విశ్వం ఏవో ఎవరికీ అర్థంకాని మాటలు, పాటలు గొణుగుతుంటాడు. ఉత్సాహము, నిరుత్సాహము వెంటవెంటనే అతన్ని ఆవరించి మరుక్షణంలో మాయమౌతుంటాయి. కొంతసేపటికి చేతుల్తో తల పట్టుకుని]

విశ్వం : (నిరాశతో) ఎంత కాలమని ఇట్లా ఒంటరిగా తిరగాలి నేను? ఏవో అర్థంకాని ఆశయాలు, ఆవేశాలు... ఇంకా ఏమేమిటో.. ఎంతకాలం ఇట్లా నాలో అణగిమణగి ఉంటాయి?? వీటిని పైకితీసి, ఉద్ధరించి లోకకల్యాణం చేసేదాతే లేడా? నిక్షిప్తమైన ఇవి నా ఈ లోకానికి నిరుపయోగమైపోతాయా?

[విజ్ఞానం ప్రవేశిస్తాడు]

విజ్ఞానం : ఎందుకు పిల్చావు?

విశ్వం : ఎవరు నువ్వు?...ఎవరు పిల్చారు నిన్ను??

విజ్ఞానం : (నవ్వి) నువ్వే పిల్చావు... ఇప్పుడే పిల్చావు.. నేను విజ్ఞానాన్ని.

విశ్వం : అయితే ఏమంటావు?

విజ్ఞానం : ఎందుకు పిల్చావో చెప్పు. నీకు ఏం సహాయం కావాలో చెప్పు.. నీ ఈ పరిస్థితికి కారణమేమిటో చెప్పు...

విశ్వం : (విసుగ్గా) ఇదంతా ఎందుకు నీకు? నువ్వు నాకేం చెయ్యగలవు?

విజ్ఞానం : అదే నేనడిగేది.. నీకేం సహాయం కావాలి?.. ఏది కావాలన్నా చేస్తాను. ఈ ప్రకృతిలో విజ్ఞానానికసాధ్యమే లేదు.. చెప్పు, ఏం చెయ్యాలో చెప్పు, చేస్తాను.

విశ్వం : విజ్ఞానం...పేరు బాగుంది. సరే, నే చెప్పింది చెయ్యలేకపోతే?

విజ్ఞానం : హుం.. పరీక్షించు ... చేతకాకపోతే నాదార్ని నేపోతా..ఎప్పటిలా నీ పిచ్చిలో నువ్వుపడి కొట్టుకోవచ్చు.

విశ్వం : సరే...చూడు విజ్ఞానం! ఎన్నో తరాలనుంచి ఇలా ఒంటరిజీవితాన్ని గడుపుతున్నా. చూచినవే చూచి, తిన్నవే తిని, ఆడినదే ఆడి, పాడిందే పాడి నా ప్రాణం విసుగెత్తిపోతూంది. అప్పుడప్పుడు నాలో ఏదో క్రొత్తదనం కన్పిస్తూంటుంది. అదేదో నాకే అర్థంకాదు. రకరకాల ఆదర్శాలు, రకరకాల ఆవేశాలు నన్నాక్రమిస్తుంటాయి. ఒక్కటికూడ నాకు ఉపకరించటం లేదు.

విజ్ఞానం : బాగుంది. నా ప్రతిభనంతా వినియోగించి నిన్ను పూర్తిగా మారుస్తాను. నిన్ను ఎంతో ముందుకు నడిపిస్తాను...నీకు వినోదాన్ని, హాయిని, సంతోషాన్ని కలిగిస్తాను.. అందుకు నీకొక స్నేహితుణ్ని పరిచయం చేస్తాను అతను, నువ్వు విసుగు పుట్టేట్టు విహరించండి. (నెమ్మదిగా చప్పట్లు కొడతాడు. వినోదం ప్రవేశిస్తాడు.)

వినోదం : (విజ్ఞానాన్ని, విశ్వాన్ని చూచి) నమస్తే.. (విశ్వం పకపక నవ్వుతాడు) ..ఎందుకు అట్లా నవ్వుతావు?...

విజ్ఞానం : చూడు విశ్వం, ఇతనే వినోదం. నిన్ను సంతోషపెట్టటానికి నీకు ఆనందం కల్గించటానికి ఏదన్నా చేస్తాడు. అతనికి చేతకాకపోతే నాదగ్గరకు రా. అప్పుడు నీ కోర్కె నే తీరుస్తా. హాయిగా కాలం వెళ్ళబుచ్చండి.. (వెళ్లిపోతాడు)

వినోదం : ఏయ్, విశ్వం! ఇందాక ఎందుకు నవ్వావ్?

విశ్వం : అహఁ......ఏం లేదు. నిన్ను చూస్తేనే నవ్వొచ్చింది. అందులో అదేదో చేతులు రెండూ ఎత్తిపెట్టావు. అది మరీ నవ్వు పుట్టించింది...సరేగాని, వినోదం! ప్రతిరోజు చూచిందే చూచి, పాడిందే పాడి, ఆడిందే ఆడి నాకు అసహ్యం కలుగుతోంది.

వినోదం : అయితే ఉండు. (పోయి సారా, సీసా, గ్లాసు తెస్తాడు).. చూడు విశ్వం! ఇది ద్రాక్షసారా. సరిక్రొత్త సారా.. ఇది తాగితే ఎంత మధురంగా ఉంటుందనుకున్నావ్. స్వర్గసౌఖ్యాలనుభవించినట్లుంటుంది. (వరుసగా రెండు గ్లాసులు తాగి) చూడు.. నా...పాట . చూడు...నా.. ఆట...చూడు......దీని ముందు.. ఏది...పని.....కో...స్తుంది... మధురం.. మధురం.. నిన్నీ...స్వ...ప్న.. లో..కం...చే.ర్చ.. టా..ని..కే.. నీ.. కు ..ఈ...ఆ..నం..దం.. ఇ వ్వ..టా..ని . కే .విజ్ఞానం. నన్ను పుట్టించాడు.. తాగు..నువ్వు తాగు (విశ్వం నోట్లో పోస్తాడు) ఇంకా తాగు...రా.. నాతో

రాజకీయాలలో మొన్న మొన్ననే కాలుపెట్టిన యువకుడొకడు పార్లమెంటుకి ఎన్నికైనాడు. అందరూ ఆశ్చర్యపోయారు—అవతల అంత పేరు మోసిన రాజకీయ నాయకులు నిలబడివుంటే, అల్లాటివారందరికీ, నిన్నగాక మొన్న కన్ను తెరిచిన యీ కుర్రాడు ఎలా కొట్టేశాడా అని!

ఎవరో ఒకాయన యీ యువకుణ్ణి అడిగాడు – "నిన్నగాక మొన్న కళ్లు తెరిచిన కుర్రాడివి నువ్వు అంత పెద్ద నాయకుణ్ణి ఎల్లా ఓడించగలిగావని."

"ఆ–దానికేముందీ? నన్ను ఎరుగున్న ప్రతి వొక్కడూ ఆయనకే వోటు వేశాడు ఆ పెద్దమనిషిని ఎరిగివున్న ప్రతి వ్యక్తీ, నాకే వోటు వేశాడు. ఆయనను ఎరిగినవున్న వాళ్లు చాలా ఎక్కువమందే!" అన్నాడు ఆ యువకుడు.

రా......రావేం...(విశ్వం చెయ్యి పుచ్చుకుని బలవంతంగా లాక్కుపోతాడు.)

*   *   *

## [రెండవ రంగము]

[సమయం : రాత్రి 12 గంటలు. విజ్ఞానం ఒసగదిలో కూర్చొని తీవ్రంగా ఆలోచిస్తూ ఉంటాడు. మధ్య మధ్య లో 'అవును. చెయ్యాల్సిందే...నా జ్ఞానం అంతా వినియోగించి వినోదానికి జీవంపొయ్యాల్సిందే... ...చేస్తాను. చేసి తీరుతాను.' అంటూ ఉంటాడు. మళ్ళీ కొంతసేపు ఆలోచించి "బాగుంది...అంతే...విత్తం, విత్తం కావల్సిందే...విశ్వానికి ఆనందం చేకూర్చటానికి విత్తం కావల్సిందే" అంటూ ఉండగా దిగాలుగా వినోదం ప్రవేశిస్తాడు.]

వినోదం : నమస్తే!

విజ్ఞానం : (కోపంగా) ఏమిటిది? విశ్వాన్ని ఒంటరిగా వదలి ఎందుకొచ్చావు ఇక్కడికి ??

వినోదం: పగలంతా ఆయన్నే సంతోష పెడుతున్నాను. రాత్రి పదిగంటలదాకా ఆయన పాదాల దగ్గరే కనిపెట్టుకూర్చుటాను. నాకు తెలియకుండా నే 11 గంటలైతే చాలు, కళ్ళు మూస్తాడు, విశ్రాంతి విశ్రాంతి అంటూ...అప్పటి నుండి నాకు పిచ్చెత్తినట్లుంటుంది.

విజ్ఞానం (బిగ్గరగా నవ్వి) విశ్రాంతి... విజ్ఞానానికి విశ్రాంతి అక్కర్లేదు. విశ్వానికూడ విశ్రాంతి లేకుండ చేస్తాను...అదే ఆలోచిస్తున్నా...

వినోదం: విశ్వాన్ని సంతోష పెట్టటానికి నాకు నేనే యమయాతన్లు పడుతున్నా. ఒంటరిగా...మరో సహాయం లేకుండా...ఎంత కాలం ఈ విశ్వానికి సేవ చెయ్యాలీ ..?

విజ్ఞానం : ఒద్దు. నువ్వేమాత్రం కష్టపడద్దు. (చప్పట్లుకొట్టి విత్తం అని పిలుస్తాడు. 'విత్తం' ప్రవేశిస్తాడు.) చూడు విత్తం! ఎంతో కాలంనుండి నాకు బానిసగా ఉంటున్న నీకు స్వేచ్ఛ నిస్తున్నాను. విశ్వానికి ఆనందం కూర్చటానికి నిన్ను విడుదల చేస్తున్నాను...వెళ్లు...నీ ఇష్టప్రకారం విహరించు...వెళ్లు...

విత్తం : హాఁ హాఁ హాఁ ... స్వేచ్ఛ' అవును, విత్తానికి స్వేచ్ఛ. హాఁ హాఁ హాఁ... ఎన్ని తరాలనుండి నీకు సేవచేశాను! ఎంత నిర్దాక్షిణ్యంగా వాడుకున్నావు నన్ను... చెప్పుక్రింద తేలులా అణగి మణగి పడి ఉన్నా. హాఁ హాఁ హాఁ...ఇప్పుడు నీకు నాకు సంబంధం లేదు. చూడు, నన్నెంత కష్టపెట్టావో నిన్నంత దుఃఖపెడతాను... ఏయ్, వినోదం! ఇకనుంచి నువ్వు నాకు బానిసవి. రాఁ...నా వెంట రా...రావేఁ (చెయ్యిపట్టుకు లాక్కుపోతుంటే విజ్ఞానం తలవంచుకు ఆలోచిస్తూ ఉంటాడు కొంతసేపు ఉండి వెళ్ళిపోతాడు. ప్రక్కనుండి విశ్వం, వినోదం, విత్తం కలసివస్తారు. విత్తం చేతిలో డబ్బునోట్లు, వినోదం చేతిలో *Playing, Cards* సారా సీసాలు, గ్లాసులు ఉంటాయి. ముగ్గురి నోళ్ళలోను సిగరెట్లు ఉంటాయి.)

వినోదం : (సారా త్రాగుతూ) భలే విత్తం. ఈ ప్రపంచంలో నీకు సాటి లేరనిపించావు. నాకు ఎంతో గొప్పసహాయం చేశావు. ఈ విశ్వానికి రాత్రనక పగలనక ఆనందం కలిగించటానికి ఎంతో తోడ్పడ్డావు. నీ మహిమ నీకే తెలియాలి...నాకు తెలుసు...ఏదీ ఒక్క గ్లాసు. పొయ్యి, ఇంకా పొయ్యి...(పోసుకుని త్రాగుతాడు.)

విశ్వం : (త్రాగుతూ) అబ్బ! ఎంత మధురంగా వుంది. చూడు విత్తం! నువ్వు నా దగ్గరుంటే చాలు...స్వర్గతుల్యంగా వుంటుంది. నువ్వు లేందే విశ్వమే లేదు. వినోదం అసలే లేడు... పొయ్యి......సారా అంతా పొయ్యి. (త్రాగుతూ) నిండా పొయ్యి...ఇంకా పొయ్యి... తే, పేక తే. ఏయ్, వినోదం... రా... ఆడదాం. రా, పాడదాం.

[అంటూ వెళ్లిపోతారు.]

విత్తం : హాహాహాఁ...హాహాహాఁ...... విశ్వం, వినోదం, విజ్ఞానం. హాఁహాఁహాఁ... ఎవరు వీళ్ళంతా?...నాకు బానిసలు. నేలేందే ఈ విశ్వమే లేదు...వినోదం అంతకన్నా లేదు. ఎవరికన్నా, దేనికన్నా నేనే ముందుగా కావాలి. నే చెయ్యలేని పనే లేదు. చెప్పండి! ఎవరికక్కా వాలి ఈ విత్తం. విశ్వానికా, వినోదానికా, విజ్ఞానానికా...అన్నిటికీ నేనే కావాలి.. లేదు. విజ్ఞానికి విత్తం లేదు. విజ్ఞానం నాకోసం తపించి తపించి కృశించిపోవాల్సిందే...అబ్బ...ఎంత కష్టపెట్టాడునన్ను ...తిన ఇష్టప్రకారం వాడు కొన్నాడు ...చేస్తాను. విజ్ఞానాన్ని అష్టకష్టాలపాలు చేసి నష్టానికి గురిచేస్తాను. హాఁహాఁహాఁ... హాహాఁ......హాహాహాఁ...

(విత్తం వెళ్లిపోతాడు.)

—: తెర :—

## [మూడవ రంగము]

[విజ్ఞానం చినిగిపోయిన ఒట్టలతో మాసినగడ్డంతో పిచ్చివాడులా వుంటాడు. గదిలో టేబిలుమీద పరిశోధనా సామగ్రి ఉంటుంది. మండుతున్న కొవ్వు వత్తులు, సామీద మరుగుతున్న నీళ్ళు, పెద్ద పెద్ద గాజు సీసాలు, *Acide* టేబుల్ మీద ఉంటాయి. విజ్ఞానం వీటన్నిటిని చూస్తూంగా ఆలో దీర్ఘ చిస్తూ ఉంటాడు. ప్రక్కనుండి విత్తం ప్రవేశిస్తాడు.]

విత్తం : (ప్రవేశించి దర్పంగా) ఏమిటి విజ్ఞానం దీర్ఘంగా ఆలోచిస్తున్నావు?... ఇదంతా ఏమిటి?...అదేమిటి, మనిషి ఇలా మారిపోయావు?...ఆ చిరిగిన బట్టలు, శుభ్రం లేని మురికి శరీరం; సంస్కారం లేక జడలు కడుతున్న వెంట్రుకలు, దిగాలుపడిన నీ ముఖం ఏదో వెలితిని ప్రదర్శిస్తున్నాయి...

విజ్ఞానం : ఏమీ లేదు. లోకకల్యాణానికి తోడ్పడితే ముట్టిన ప్రతిఫలం ఇదంతా. విశ్రాంతి పొందుతున్న విశ్వానికి కొత్త రుచులిన్ని కలుగజేసినందుకు ఏర్పడిన దుస్థితి ఇదంతా...అంతే.

విత్తం : ఏదో వేదాంతం మాట్లాడుతున్నారు విజ్ఞానం!



"మీరు నడుపుతున్న పత్రిక మా పిల్లల మీద బాగా పని చేస్తున్నదండీ"

"ఓహో! అలాగా!... అంత బాగా వుపయోగపడుతున్నదన్న మాట."

"మరే నండి. నిన్న మా కుర్ర వెధవలు యిద్దరూ కీచులాడుకొంటూ వుండగా నా కంటపడింది. ఆ వాళంగా మీ పత్రికనే చుట్టగా చుట్టి యిద్దరి వీపులూ మోగించేశాను. ఇక మళ్లా వాళ్లు నోరెత్తితే ఒట్టు!"

నిజానికి నిజం తెలుసుకోవటం అన్నది ఏమంత కష్టమైన విషయం కాకపోవచ్చు కానీ, తీరా నిజం తెలుసుకొన్నాక, దాన్ని దాచటానికే ఎక్కువ కష్టపడవలసి వస్తుంటుందేమో!

విజ్ఞానం: ఇది వేదాంతం కాదు; నీ రాద్ధాంతం. చూడు, విత్తం! నిన్ను లోక కల్యాణానికి విముక్తి చేశాను. నీకు స్వేచ్ఛనిచ్చాను. సర్వ స్వాతంత్ర్యం ఇచ్చినందుకేనా నన్ను ఇట్లా పీడిస్తున్నావు? గర్వంధరిద్రుణ్ణి చేశావు... ఇంకా నువ్వేం చెయ్యగలవు?...ఇంతకన్న నువ్వేం చేస్తావో చెప్పు...

విత్తం: హహహః...పాపం. నేను నీ దగ్గర బానిసగా ఉన్నప్పుడు ఏమేమి మాట్లాడేవాడివో గుర్తుకు తెచ్చుకో. ఎన్ని సార్లో, ఎందరిముందో ఈ ప్రపంచంలో నువ్వు చెయ్యలేనిదే లేదని, నీకు సాటి మరెవ్వరూ లేరని పల్కిన ప్రగల్భాలు జ్ఞాపకం చేసుకో. చూడు. ఇప్పుడు నే లేనిదే, ఈ విత్తమే లేనిదే, విశ్వమే లేదు.. వినోదం అసలే లేదు. ఆనందం అంతకుముందే లేదు...ఎవరికొక్కావాలి నీ విజ్ఞానం? జ్ఞానరహితమైనా నేనే విశ్వాన్ని పోషిస్తాను. విశ్వానికి కావలసిన తిండి, బట్ట ఇస్తాను...అసలు విశ్వానికి నువ్వు అక్కరే లేదు. తెలుసుకో...ఇప్పటికన్నా ఈ విత్తం నీకన్న గొప్పవాడని తెలుసుకో... హః హః హః...

విజ్ఞానం: (కోపంతో) కాదు. ముమ్మాటికీ కాదు. లోకం దారిద్ర్యమన్నా అనుభవిస్తుంది కాని నీతి, న్యాయం, నిలకడలేని విత్తాన్ని, అందులో విశ్వానికి సహాయంగా విజ్ఞానం సృష్టించిన విత్తాన్ని, విజ్ఞానంకంటె ఉత్తమంగా అంగీకరించదు...

విత్తం: విజ్ఞానం...అంటే ఏమిటి? తినటానికి తిండి, కట్టటానికి గుడ్డ, అనుభవించటానికి ఆనందం ఇవ్వలేని నీ విజ్ఞానం ఎవరికి కావాలి? అడుగు...విశ్వాన్ని అడుగు. నువ్వు తనకి కావాలో నేను కావాలో కనుక్కో...

విజ్ఞానం: విత్తం...విశ్వానికి దినావసరాల్ని కలుగచేస్తూ, ఆనందం, వినోదం కొన్ని కూర్చటానికి వినియోగపడే విత్తం, నిరంకుశంగా, నిరర్థకంగా లోకాన్ని కబళిస్తోంది. వీల్లేదు, అట్లా జరగటానికి వీల్లేదు. జరగనివ్వను.

విత్తం: నువ్వెవరు జరగనివ్వటానికి. విశ్వమే నన్ను ఎన్నుకుంది. మరో క్షణంలో నీకు ఈ విశ్వంలోనే స్థానం లేదు. నువ్వుకూడ నామీదే ఆధారపడి ఉండాలి. లేకపోతే నా బంగారు సంకెళ్లతో నిన్ను సన్మానించాల్సి ఉంటుంది.

విజ్ఞానం: (కోపంతో) ఏమిటి, బెదరిస్తున్నావా? నీ బెదరింపులకు అదురుతాననుకుంటున్నావా? నిన్ను, నీ సహచరుల్ని తల్చుకుంటే ఒక్క క్షణంలో మృత్యువుకు బలిచేస్తాను...

విత్తం: తినబోతూ రుచులడగటమెందుకు...కొద్దిసేపటిలోనే ఎవరు బలౌతారో తెలుస్తుంది. నువ్వే విశ్వాని కుపకరిస్తావో, లేక అధోగతి పాలౌతావో తెలుస్తుంది.

విజ్ఞానం: అధోగతి! ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చేస్తే ఎవరికైనా అధోగతే...గుర్తుంచుకో...నువ్వు వాళ్లను కల్పుకునే లోపలే నీకు అధోగతి తప్పదు ...పో...ముందు ఇక్కడనుండి బయటికి పో...

విత్తం: హఃహఃహః...హఃహఃహః... కొద్దిసేపట్లోనే తెలుస్తుంది, ఎవరు అధోగతి పాలౌతారో...జాగ్రత...హహహః.

[విత్తం వెళ్ళిపోతాడు.]

విజ్ఞానం: అంతా ఒక్కసారిగ ముంచుకొచ్చింది. ఈ విశ్వాన్ని సంతోషపెట్టటానికి వినోదాన్ని సృష్టించాను. వినోదానికి చేదోడు వాదోడుగా ఉండటానికి విత్తాన్ని బానిస విముక్తి చేశాను. తమతోడిదే లోకమంటూ ఇచ్చిన అధికారాన్ని దుర్వినియోగం చెస్తున్నారు. వీళ్లను క్షమించటమా?... క్షమిస్తే ఏమౌతుంది?......లోకంలో విజ్ఞానమే నసిస్తుంది. మానవులకు పశువులకు భేదమే ఉండదు...తప్పదు. ఈ విత్తాన్ని శిక్షించి తీరాల్సిందే...(బిగ్గరగా కేక వేస్తాడు "పిశాచం" అంటూ. పిశాచం ప్రవేశించి ఒక ప్రక్క నిలబడతాడు) ఏయ్, పిశాచం! ఒక పెద్ద ప్రళయం కల్పించు. ఈ లోకంలో స్వార్థమనే విత్తం లేకుండా చెయ్యి ...ఇంకా ఉన్న దుష్టశక్తుల్ని కూడ శిక్షించు...

పిశాచం: మరిమీరు...?

విజ్ఞానం: నాకేం భయం లేదు.

పిశాచం: చిత్తం (Acid ను మరుగుతున్న నీళ్లలో పోస్తాడు......దాంటో రాళ్ళు కూడ వేస్తాడు, దుర్వాసన, పెద్దమోత వచ్చేటట్టు చేస్తాడు. సీసాలు క్రిందకుతోసి పగలకొడతాడు. అంతా ప్రళయంలాగా సృష్టిస్తాడు. విజ్ఞానం ముక్కుకు రంగు గుడ్డపెట్టుకు వెళ్లిపోతాడు. పిశాచం వెళ్లిపోతాడు. స్టేజి మీదకు విశ్వం, వినోదం, విత్తం ఒకరిచేతులొకరు గట్టిగా పట్టుకుని వస్తారు. విత్తం జరిగింది తెల్సుకుంటాడు. తూలుతూ ఒకళ్ళమీద ఒకళ్ళు పడిపోతారు. కోలాహలం]

విత్తం: దుర్మార్గం చేశాడు. చచ్చు తెలివితేటల్తో ప్రళయం కల్పించాడు.

వినోదం: దీనికంతా కారణం నువ్వే. లేనిపోని గొప్పతనం ఆపాదించుకుందామని విజ్ఞానాన్ని అనరాని మాట అన్నావు. అతన్ని చులకనగా చూచావు. నిన్ను బానిస విముక్తుణ్ణి చేశాడన్న మేలన్నా జ్ఞాపకం ఉంచుకోలేకపోయావు...కృతఘ్నుడవు...

విశ్వం: ఇప్పుడు మనగతేమిటి?

వినోదం: అధోగతి, దుర్మరణం...

విత్తం: మరి విజ్ఞానం సంగతి...?

వినోదం: చిరస్థాయిగా నిల్చి ఉంటాడు..

విత్తం: అసంభవం (అంటూ వుండగా పెద్ద ఆకు మండుతూ మీదపడుతుంది. చప్పుడు. చిన్న చిన్న మంట గోళాలు మీదపడి పెద్ద శబ్దంతో ప్రేలుతాయి. భయంతో ఎవరికివారు చేతులువదలి తలో వైపు పడిపోతారు. ప్రతివాడి వంటినిండ రక్తం, మసి అవుతుంది. అదేస్థితిలో తూలుతూ విజ్ఞానం ప్రవేసిస్తాడు. ప్రళయం ఆగిపోతుంది. తూలుతునే స్టేజిఅంతా వెతుకుతాడు.)

విజ్ఞానం: జరిగిందే, సర్వనాశనం జరిగింది. ఇడుగో మత్తెక్కిన విత్తం. నోరు తెరుచుకొని, కళ్లుపోయి సర్వనాశనమయాడు. ఇదెవరు? వినోదమా? పాపం వినోదం. నువ్వుకూడ బలి అయావు..తప్పని సరైంది. (విశ్వాన్ని చూచి) అయ్యో... విశ్వం! నువ్వుకూడ ఉన్నావా? దెబ్బలు బలంగా తగిలాయే...పాపం...(సేద తీరుస్తాడు. విశ్వం తేరుకుని.)

విశ్వం: (నీరసంగా) ఎవరు. విజ్ఞానమా! ఇదంతా ఏమిటి.

విజ్ఞానం: ఇది విత్తం మత్తుప్రభావం. ఒళ్ళెరుగక తనే గొప్పవని ప్రవర్తించాడు. ఇచ్చిన స్వేచ్ఛని సద్వినియోగం చేసుకోలేక పోయాడు. అందుకు అధోగతిపాలయ్యాడు. అడుగో...అటు చూడు.

విశ్వం: అయితే నేనుకూడ ఇందుకు బాధ్యుడినా?

విజ్ఞానం: నువ్వేమిటి, ప్రతిఒక్కరూ బాధ్యులే. చెడిన అవయవం బాగుపరచే

శస్త్ర చికిత్సకు సర్వావయవాలకు నొప్పి కలుగుతుంది...పాపం ఏమీ ఎరుగని వినోదంకూడ నసించాడు. నన్ను చూడు. నేను కూడ మీతోపాటు పాలు పంచుకున్నాను. ఈ స్థితిలో నీకు విశ్రాంతి కావాలి. నీకు పరిచర్యలు చెయ్యటానికి విశ్రాంతిని పిలుస్తాను. ఎవరక్కడ! (విశ్రాంతి ప్రవేశిస్తాడు) విశ్వానికి సంపూర్ణారోగ్యం కలిగేదాకా పరిచర్యలు చెయ్యి...జాగ్రత...విశ్వం! విశ్రాంతి తీసుకో... నే వస్తా...

[విశ్వం, విశ్రాంతి నమస్కరిస్తుంటే విజ్ఞానం నెమ్మదిగా వెళ్ళిపోతాడు.]

—: తెర :—

★




సక్రమ వ్యాపార నిర్వహణము ముఖ్యముగా ఆ యా సంస్థలలో పనిచేయువారిపై ఆధారపడియుండును. ఆఫీసులో పనిచేయువారి పనితనముపైనను, వారి చాతుర్యముపైనను యదార్థ విషయములు ఎప్పటికప్పుడే

**మీ ఆఫీసులో 10 నుంచి 5 వరకు**

లభింపగలవు. నిర్ణీత క్రమపద్ధతిని పనులు జరుగును. సామాన్యముగా కనుపించే "టీ" రెండుకప్పులు దినమునకు రెండుసార్లు వీరికిచ్చినచో, అది వారియందు చురుకుదనమును పుట్టించి, వారివారి పనులను హెచ్చరికతో చేయించుటకు తోడ్పడును.



**టీ**

పనిచేయువారలకు పనియందుత్సాహము కలిగించును

సెంట్రల్ "టీ" బోర్డువారివల్ల ప్రచురింపబడినది.

CTB-93